01ATP10F_01ATP10F.qxd 10-03-2026 PM 11:12 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 11 మార్చి 2026 పేజీలు : 04




# రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో అల్పాహార సమావేశం

**అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో**

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పలు రాష్ట్రాల ఎంపీలకు ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో సహచర ఎంపీలతో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇతర పార్లమెంట్ సభ్యులతో ఆత్మీయంగా చర్చలు జరిపి, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఆత్మీయ ఆతిథ్యానికి రాష్ట్రపతికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

← రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో అల్పాహార సమావేశం

# రాజకీయ చదరంగంలో అధికారులు బలిపశువులా..?

**- ఏసిబి దాడులతో బెంబేలెత్తుతున్న 'కార్పొరేషన్' ఉద్యోగులు..!**

**- భవిష్యత్‌లో విధులు నిర్వర్తించడం కష్టతరమేనంటూ..ఆవేదన.!!**




**అనంతపురం మార్చి10 ప్రభాతవార్త**

రాజకీయ చదరంగంలో అధికారులు బలిపశువులు కాకతప్పదా.. భవిష్యత్‌లో విధులు నిర్వర్తించడం కష్టతరమేనంటూ పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేయడం కనిపించింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్త దాడుల్లో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఏసిబి అధికారులు ఆకస్మికంగా వచ్చి తమకు వచ్చిన ఫిర్యాదుల మేరకు సంబంధిత రికార్డులు స్వాధీనం చేసుకుని ఆ మేరకు నిర్మాణాలు, ఫీజులు కట్టించారా.. అన్న కోణంలో రెండురోజులు పాటు క్షేత్రస్థాయిలో ఫిర్యాదులును పరిశీలిస్తామని వెల్లడించారు. ఈ తరుణంలో నగరపాలక సంస్థలోని ఆయాశాఖల అధికార, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని చెప్పవచ్చు. రాజకీయ ఒత్తిడులను తట్టుకుని పనిచేయాలంటే భవిష్యత్ కాలం బరువుగా వుంటుందని పలువురు చర్చించుకోవడం కనిపించింది. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తోంది. అలాగే గత వైసిపి ప్రభుత ్వంలోని పాలకవర్గం ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతోంది. ఈ క్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు ఇరువైపుల రాజకీయ ఒత్తిడులకు గురౌతూ తీవ్ర మానసిక క్షోభకు గురౌతున్నారన్న ప్రచారం వుంది. ప్రస్తుతం వైసిపి పాలకవర్గంలో గ్రూపులు, మరోవైపు కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే అనుచరులు, టిడిపిలోనే అసమ్మతి వర్గం నేతలతో పాటు బిజెపి, జనసేన పార్టీలతో పాటు ప్రజా సంఘాలు, కులసంఘాల నుంచి ఒత్తిడులు అధికమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత ఆరు నెలల్లో 5 మంది కమిషనర్లు మారారంటే ఎలాంటి పరిస్థితి వుంటుందో మనకు స్పష్టంగా వుంటుంది. ఈ తరుణంలో కమిషనర్‌గా బాలస్వామి బాధ్యతలు స్వీకరించి ఒత్తిడులను అధిగమించి ఏడాది పాటు విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో జస్వంతరావు కమిషనర్‌గా విధుల్లో చేరి నేటికి నెల రోజులు అవుతోంది. ఈ నెల రోజుల్లో తనదైన శైలిలో కమిషనర్ జస ్వంతరావు ఆయా శాఖలను సమన్వయం చేసుకుని తనదైన శైలిలో నిత్యం ప్రజలకు, ఉద్యోగులకు అందుబాటులో వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పవచ్చు. అలాగే నగరప్లానింగ్ విభాగంలో రెండు ఏసిపి పోస్టులతో పాటు ప్లానింగ్ అధికారులతో పాటు సూపర్‌వైజర్లు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులు గత ఐదు, ఆరు నెలలుగా ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలో ఇన్‌చార్జ్ టిపిఓగా ఓంకార్ రెండు నెలల క్రితం నుంచి విధులు నిర్వర్తిస్తుండగా, సూపర్‌వైజర్‌గా దుర్గాంజలి వుంటూ స్వర్ణ వార్డు సచివాలయ పా ్లనింగ్ సెక్రటరీలతో తమదైన శైలిలో విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిద్దరూ నగరంలో నిర్మాణాలకు సంబంధించి అనుమతులతో పాటు ఫిర్యాదులు, ప్రభుత్వ అమలు చేస్తున్న నక్షా ప్రోగ్రాంతో పాటు కోర్టు కేసులు సైతం చూడాల్సి వుంది. అదేవిధంగా ప్రస్తుత పాలకవర్గంలోని గ్రూపుల మధ్య విబేధాలతో పలువురు ఒకరిపై ఒకరు ఫిర్యాదులను ఫోన్‌లలో ఒత్తిడి తీసుకురావడంతో పాటు ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. ఇదేతరహాలో కూటిమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యే అనుచరులు, డివిజన్లలో ఛోటా నాయకులు, టిడిపిలోని మరో వ్యతిరేఖ వర్గంతో పాటు బిజెపి, జనసేన పార్టీల నాయకులంటూ తమదైన శైలిలో ఫిర్యాదులు, సిఫారసులు వున్నాయి. ?ఇలాంటి తరుణంలో అధికారులు వ్యక్తిగత తప్పులు చేయాలంటే సాధ్యమయ్యే పనేనా.. రాజకీయ ఒత్తిడులతో చిన్నపాటి తప్పులు చేస్తే నేడు వాటిని భూతద్ధంలో వేసి చూపించి అధికారులు, ఉద్యోగులుపై ఏదేని చర్యలు వుంటే వారి భవిష్యత్ ఇబ్బందికరంగా వుంటుంది. సిఫారసులు చేసిన రాజకీయ నాయకులు ఇలాంటపుడు కనుమరౌగుతారని పలువురు ఉద్యోగులు ఆందోళన చెందడం కనిపించింది. సిఫారసులు పార్టీలకు అతీతంగా వస్తుంటాయని, వాటిని చేయకుంటే అలాంటి ఉద్యోగులపై ఒత్తిడి తీసుకొస్తారని లేకుంటే సెలవుపై వెళ్లడమా.. బదిలీ చేయించుకోడమా.. అంటూ రాజకీయ ఒత్తిడులతో మానసిక క్షోభ అనుభవించాల్సి దుస్థితి. ఏది ఏమైనప్పటికీ ఏసిబి అధికారుల రికార్డుల పరిశీలనలో పెద్ద పెద్ద భవంతుల నిర్మాణాల రికార్డులను స్వాధీనం చేసుకుని ప్రత్యక్షంగా నిర్మాణాలను పరిశీలిస్తామని అధికారులు చెపుతున్నారు. ఈ భవంతులను నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వాలంటే రాజకీయ ఒత్తిడులు లేకుండా అధికారులకు సాధ్యమౌతుందా.. అన్న విషయం మనకు స్పష్టమౌతుంది. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా భవిష్యత్‌లో నగరపాలకసంస్థలోని ఆయా శాఖల అధికారులు,ఉద్యోగులు విధులు నిర్వర్తించడం కష్టతరంగా వుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నవ నరసింహుని తిరునాళ్లకు పోటెత్తిన లక్షలాది మంది భక్తులు

**- గోవింద నామస్మరణలతో మారుమ్రోగిన కదిరి తిరుమడ వీధులు - బ్రహ్మరథాన్ని లాగి ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కందికుంట**



రథోత్సవంలో పాల్గొన్న లక్షలాది భక్తులు



లక్ష్మినరసింహస్వామి



రథోత్సవం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



రథోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శాంప్రసాద్, ఆలయ ఈఓ వెండిదండు శ్రీనివాసరెడ్డి



రథోత్సవం సందర్భంగా పోలీసు బందోబస్తు

**కదిరి, మార్చి 10 ప్రభాతవార్త**

నవ నరసింహక్షేత్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్స వం మంగళవారం ఎంతో అట్టహాసంగా అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో దేవస్థానం వారు నిర్వహించారు. ప్రముఖ ప్రసిద్ధి గాంచిన కదిరి బ్రహ్మరథోత్స వాన్ని ఆనవాయితీగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా పురోహితులు పూజలు చేసి 8:45 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. వసంత వల్లబుడికి పట్టు వస్త్రాలను సమర్పించే జీవోను తెచ్చిన ఘనత టిడిపి అధినేత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. అంతకు ముందు వేద పండితులు వేద మ ంత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేతుడై శ్రీవారి రథోత్స వాన్ని కళిశ పూజ, కుంకుమార్చన, మహాదివేదన, ధూపదీప నైవేద్యాలు, మంగళహారతుల సమర్పణ అనంతరం గుమ్మడికాయ దిష్టి తీసి తేరు గమణనాన్ని నిర్ధారించారు. అనంతరం బేరిపల్లి, కుటాగులమూర్తి పల్లి, నాగిరెడ్డిపల్లికి చెందిన నరసింహ బ్రహ్మరథోత్స వ సేవకులు ఆనవాయితీగా వచ్చి తెడ్లు, మోపులు, క ర్రల సహాయంతో తేరునులాగి అట్టహాసంగా ముందుకు తీసుకెళ్లారు. ఈ బ్రహ్మోత్స వాల్లో భాగంగా స్వామివారికి సమర్పించే మిరియాలు, దవ్వనం చల్లి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. తిరుమడ వీధులు మొత్తం ఎక్కడ చూసినా గోవింద నామ స్మరణతో మారుమ్రోగిపోయాయి. కోనేటి సర్కిల్‌లో 20 నిమిషాల పాటు తేరు మొండికేసింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి భక్తులను ఉత్సా హపరిచి రథగమాన్ని నిర్దేశిస్తూ ముందుకు తీసుకెళ్లారు. తెడ్ల సమాయంతో రథగమాన్ని దిశానిర్దేశం చేశారు. శివాలయం వరకు వారి సహాయంతో శ్రీదేవి భూదేవి సమేతుడైన నరసింహుడు ముందుకు సాగారు. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాక కోస్తా జిల్లాల నుంచి నరసింహస్వామి బ్రహ్మోత్స వానికి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మహిళా భక్తాదులు కదిరి మల్లెలు, దవనం, కదిరి మిరియాలు, కుంకుమను ఆనవాయితీగా స్వామివారికి సమర్పించుకుని విశేష పూజలు నిర్వహించారు. నరసింహస్వామి బ్రహ్మరథోత్స వం ఊరేగుతున్న శ్రీవారిని కన్నుల పండువగా భక్తులు వీక్షించారు. కదిరిలో ఎక్కడ చూసినా శ్రీవారి నామస్మరణతో అట్టుడికింది. ఈ సందర్భంగా పలువురు స్వామి భక్తులు, దాతలు, స్వామి వారి బ్రహ్మరథోత్స వానికి వచ్చిప్పసిన దాతలు అన్న ప్రసాదం, మజ్జిగ పాకెట్లు, మంచి నీరు వితరణ చేశారు. పలువురు దాతలు అన్నదాన కేంద్రాలు, అల్పాహార కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి నరసింహుని సేవలో తలమునకలై భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తమ వంతు సేవలు, సహాయ సహకారాలు అందించి నరసింహుని తేరును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు. నరసింహుని రథోత్స వం 3.04 గంటలకు యతాస్థానానికి చేరుకుంది.

మిగతా 4లో...

# కన్నోళ్లకు మిగిలిన కన్నీళ్లు...!

**- ఆశలన్నీ ఆవిరయ్యాయి - ఉరికి వేలాడిన సరస్వతీ పుత్రుడు**

**- నిర్లక్ష్యమే బిడ్డ ప్రాణం తీసింది - కడుపుకోతతో తల్లిదండ్రులు**



ఆత్మహత్యకు పాల్పడిన బీటెక్ విద్యార్థి హరిప్రసాద్



మార్చురీలో హరిప్రసాద్ మృతదేహం

**అనంతపురం క్రైమ్ మార్చి 10 ప్రభాతవార్త**

తాము పడిన కష్టాలు తమతోనే అంతం అయిపోవాలని, తమ బిడ్డల భవిష్యత్తుకు బంగారు పునాది వేయాలని ప్రతి తల్లిదండ్రులు భావించడం సర్వసాధారణం. అందుకోసం రెక్కలు ముక్కలు చేసుకుని తమ బిడ్డలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని, గొప్పవాళ్లు కావాలని వారి తల్లిదండ్రులు తమ శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. అయితే కొన్ని కళాశాలల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా చేసుకుని ఫీజుల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి పెడుతున్నారు. అయినప్పటికీ తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమ స్థోమతకు మించి అప్పో సప్పో చేసి వేలకు వేలు ఫీజులు చెల్లించి మంచి చదువును అందిస్తున్నారు. అయితే ఈ ప్రభావం విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి దెబ్బతీస్తోంది. తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు బతికించాలని, యజమాన్యాలు పెడుతున్న ఒత్తిడికి తట్టుకుని పిల్లలు చదువుకోవాల్సి వస్తోంది. అయితే సున్నిత మనస్తత్వం కలిగిన కొందరు పిల్లలు వేరే

మిగతా 4లో...

# 'నగర ప్లానింగ్' లో ఏసిబి అధికారులు రికార్డుల పరిశీలన

**-ఫిర్యాదుల మేరకు పరిశీలిస్తాం - ఏసిబి డిస్పీ ప్రసాదరెడ్డి**



రికార్డులను పరిశీలిస్తున్న ఏసిబి అధికారులు



మీడియాతో మాట్లాడుతున్న డిఎస్పీ ప్రసాదరెడ్డి

**అనంతపురం మార్చి10 ప్రభాతవార్త**

నగరపాలక సంస్థలోని నగర ప్లానింగ్ విభాగంలో మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) డిఎస్పీ ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో అందిన ఫిర్యాదుల మేరకు రికార్డులను పరిశీలించారు. ఈ పరిశీలనలో సిఐ హమీద్‌ఖాన్‌తో పాటు సిబ్బంది పాల్గొని సంబంధిత ప్లానింగ్ అధికారి ఓంకార్, సూపర్‌వైజర్ దుర్గాంజలితో పాటు సిబ్బందితో పలు ఫిర్యాదులకు సంబంధించి రికార్డులను స్వాధీనం చేసుకుని వాటిపై వివరణ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు నిర్వహించిన ఏసిబి అధికారులు బుధ, గురువారం రోజుల్లో ప్రత్యక్షంగా భవన నిర్మాణాలను పర్యవేక్షించనున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పలు నగరాల్లో ఏసిబి ఫిర్యాదులపై దాడులను నిర్వహిస్తున్న తరుణంలో అనంతపురం నగరంలో కూడా తాము నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం ఉన్నతాధికారులకు నివేదికను పంపుతామని తెలిపారు.

# నరసింహస్వామి తేరుకు నన్ను రాకుండా అడ్డుకోవడం.. సముచితం కాదు..

**- బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి**



కదిరిలో తమ వర్గీయులతో మాట్లాడుతున్న బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 10, (ప్రభాతవార్త)**

కదిరిలో మంగళవారం కన్నుల పండుగలా జరిగిన ఖాద్రీశుని బ్రహ్మ రథోత్స వం లో హౌస్ అరెస్ట్ చేయటం,తనపై హత్యాయత్నం తో పాటు దాడులు చేస్తామని కుట్ర చేయడం వెనుక రాజకీయ కుతంత్రం ఉందని బిజెపి జాతీయ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విష్ణు వర్ధన్ రెడ్డి నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం తాను తేరు లోపల ఉండకూడదని కుట్రపూరితమైన అంక్షలు విధించి నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హత్య యత్నం, దాడులు నరసింహుని ఉత్స వాల్లో మునుపెన్నడూ జరగలేదని నేడు ఎందుకు జరుగుతాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేవలం తాను రథంలో ఉండకూడదని ఇలా తనపై పోలీసులతో ఒత్తిడి తీసుకువచ్చి నిర్బంధించడం ఎమ్మెల్యేకు తగదని ఈ సందర్భంగా ఆయన వెల్లడి చేశారు. ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్స వానికి నన్ను రాకుండా కదిరి పోలీసు అధికారులు అడ్డుకోవడం తగదని విష్ణువర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కదిరి నరసింహస్వామి తిరునాళ్లలో ప్రతి ఏటా తాను పాల్గొని తన మొక్కుబడిని తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గత 30 సంవత్స రాలుగా కదిరి బ్రహ్మరథోత్స వంలో లక్షలాదిగా తరలివచ్చే భక్తులతో పాటు తాను కూడా పాల్గొంటున్నారన్నారు. కదిరి (తేరు) తిరునాళ్లలో ఇప్పటివరకు ఏ రోజు శాంతి భద్రతలకు విఘాతం కలగలేదన్నారు. అంతేకాకుండా నరసింహస్వామి బ్రహ్మరథోత్స వంలో భక్తులతో పాటు ఎంతో ఉత్సా హంగా ఎంతో ఉల్లాసంగా ఆనందంగా గడపాల్సి న సమయంలో శాంతి భద్రతల పేరుతో ఆంక్షలు విధించి తనను ఇలా కట్టడి చేసి అవమానించడం ఎమ్మెల్యేకు తగదన్నారు. ఇంతవరకు తిరుణాలలో పాల్గొనకూడదని ఎవరు తనను అడ్డుకోలేదన్నారు అయితే ఈసారి మాత్రమే తాను రాకుండా ఓ ప్రజా ప్రతినిధి ఆదేశానుసారం పోలీసు అధికారులు హౌస్ అరెస్ట్ చేసి అడ్డుకోవడం ఎంతవరకు సబబో మీరే తెలపాలని పోలీసు అధికారులను విష్ణు ప్రశ్నించారు. తనను అడ్డుకోవడం, తిరుణాలకు రాకుండా అరెస్టు చేయడం వెనుక అంతర్యం ఏమిటి అని ఆయన మండి పడ్డారు. తనపై తన అనుచర వర్గంపై ఒత్తిడి తీసుకువచ్చి ఇలా ఆంక్షలు విధించడం ఏమాత్రం ఎమ్మెల్యేకు సబబు కాదని విష్ణుహితవు పలికారు.

# నవ నరసింహుని బ్రహ్మోత్సవాలలో రాజకీయాలు చేయడం సరికాదు

**- ఖాద్రిశుని బ్రహ్మోత్సవాలకు మరింత వన్నె తెచ్చేందుకు.. శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మార్చి 10 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన బ్రహ్మోత్స వాలను విజయవంతం చేసేందుకు తన శాయాశక్తుల కృషి చేస్తానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శ్రీదేవి భూదేవి సమేత కదిరిలో వెలసిన శ్రీమద్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఈ ప్రాంత వాసులకు ఇంటి ఇలవేల్పుగా ఉన్నందువల్ల, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన భక్తులు సైతం నరసింహస్వామి తేరు తిరునాళ్లకు భక్తులు విశేషంగా మంగళవారం తరలివచ్చారు. కదిరి, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తులకు ప్రతి ఏటా నరసింహస్వామి బ్రహ్మోత్స వాలు పెద్ద పండుగలా నిర్వహించుకుంటున్నా రన్నారు. అలాంటి భక్తాదుల సౌకర్యం కోసం ప్రతఏటా.. సరికొత్త వసతి సౌకర్యాలు కల్పించాలన్న సంకల్పంతో ముందుకు పోతున్నామన్నారు. అంతే తప్ప ఎవరి మనోభావాలను దెబ్బతీసేలా ఇక్కడ వ్యవహరించలేదన్నారు. ఇప్పటికీ 50 సంవత్స రాలపైగా మాజీ ఎమ్మెల్యే పార్థసారథి రతగమన నిర్దేశానికి రథం లోపల ఉండి రథం లాగే భక్తాదులకు దిశ నిర్దేశం చేస్తూ ఉత్స వాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. పేరులో తాను ఎమ్మెల్యే అయిన కూర్చోకుండా.. కేవలం మాజీ ఎమ్మెల్యే పార్థసారథి అర్చకులు మాత్రమే అనుమతి కల్పించి రథ గమనాన్ని ముందుకు తీసుకుపోతున్నామన్నారు. అంతేతప్ప ఇక్కడ రాజకీయాలు, వివాదాలకు తావు లేదన్నారు. అలాంటివి ఏవైనా ప్రోత్స హించే వారైనా, స్వార్థపరులైన బ్రహ్మోత్స వాల అనంతరం చర్చిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్.. మీడియా సమావేశంలో వెల్లడించారు.

02ATP27_02ATP27.qxd 10-03-2026 PM 10:46 Page 1



## మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా రామకృష్ణారెడ్డి నియామకం

రాయదుర్గం మార్చి 10 ప్రభాతవార్త


స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి

రాయదుర్గం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్గా రామకృష్ణారెడ్డి నియమిస్తున్నట్లు సమాచారం మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ఈనెల 17తో ముగియను ఉండడంతో పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం స్పెషలాఫీసర్ల విధానాన్ని అమలులోకి తీసుకుని రానుంది ఈ నేపథ్యంలోనే రాయదుర్గం మున్సిపాలిటీకి జిల్లా స్పెషల్ ఆఫీసర్గా జిల్లా ఫారెస్ట్ సెంటిమెంట్ ఆఫీసర్గా నిధులు నిర్వహిస్తున్న రామకృష్ణారెడ్డిని నియమిస్తున్నట్లు సమాచారం ఈయన గతంలో కళ్యాణ్ దుర్గం ఆర్డీవోగా పనిచేసిన రామకృష్ణారెడ్డి ఈనెల 17న పదవీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది

## ప్రజలకు తాగునీటి కష్టాలు దరిచేరనివ్వం స్నర్పచ్ వనిత మల్లికార్జున

బ్రహ్మసముద్రం మార్చి 10 ప్రభాతవార్త


నూతన మోటార్ బిగిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామపంచాయతీ కోనాపురం గ్రామం నందు స్థానిక శాసన సభ్యులు సురేంద్ర బాబు ఆదేశాల మేరకు మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు సూచన తో స్థానిక సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో ముందస్తుగా వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామము నందు త్రాగునీ టి సమస్య రాకుండా ముందస్తుగా అంబేద్కర్ కాలనీ యందు కొత్తగా బోరు మోటర్ పంప్ సెట్టు పైప్ లైన్ వేసి గ్రామస్తుల తాగునీటిని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లెల వనిత మల్లి పంచాయతీ కార్యదర్శి అనిత లైన్మెన్ లింగరాజు మాజీ ఎంపీటీసీ కరేగౌడ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ సోమశేఖర్, డీలర్లు శ్రీనివాసులు నల్లమల్ల, పాపం పల్లి తిప్పేస్వామి, దండు తిప్పేస్వామి, నాగరాజు వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, హరిజన ఆలేసు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అక్కమ్మ దేవతల జాతర సర్వ శోభితంగా నిర్వహించాలి

### భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
### పానకాల మొక్కులు తీర్చుకునే భక్తులకు ప్రత్యేక మార్గం

కళ్యాణదుర్గం, మార్చి 10 ప్రభాతవార్త:


శ్రీ అక్కమ్మ దేవతల జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలో జరిగే శ్రీ అక్కమ్మ దేవతల జాతరను సర్వశోభితంగా, అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని టిడిపి యువనేత ధర్మతేజ సూచించారు. మంగళవారం శ్రీ అక్కమ్మ దేవాలయంలో జాతర ఏర్పాట్లను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, డీఎస్పీ రవిబాబు, గ్రామ పెద్దలతో కలిసి ఆయన పరిశీలించారు. జాతరకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జాతర సమయంలో భారీ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేయాలని, అవసరమైతే డ్రోన్ల ద్వారా కూడా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్ వంటి సదుపాయా లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఆలయం గర్భగుడిలో ఒకేసారి నలుగురికి మించి పూజారులు ఉండకుండా ఎండోమెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపవాస వ్రతంతో పానకాల మొక్కులు తీర్చుకునే భక్తులకు ప్రత్యేక ద్వారం ద్వారా ఆలయ ప్రవేశం కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అధికారు లు, పార్టీ నాయకులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతరఏర్పాట్లు సౌకర్యవంతంగాఉండేలా చర్యలుతీసుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి, మాజీ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజు లు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, తహసీల్దార్ భాస్కర్, మున్సిపల్ చైర్మన్ భర్త తలారి సోమశేఖర్, కౌన్సిలర్ వెంకటేశులు, పట్టణ అధ్యక్షుడు డిష్ మురళి, మాజీ కౌన్సిలర్ గోపాల్, నాయకులు తలారి సత్తి, తిమ్మారెడ్డి, ఎండోమెంట్ అధికారులు, పోలీసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


ఆలయ కమిటీ పోలీసులు గ్రామ పెద్దలతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

## సోలార్ పేరుతో జరుగుతున్న బలవంతపు భూసేకరణ ఆపాలి రైతుసంఘం డిమాండ్

కనేకల్ మార్చి 11 ప్రభాతవార్త


భూములను పరిశీలిస్తున్న ఏపి రైతు సంఘం సభ్యులు

సోలార్ పేరుతో రైతుల వద్ద నుండి బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేశారు. కణేకల్ మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మండల అధ్యక్షులు జయచంద్రా రెడ్డి మంగళవారం పర్యటించి భూములు స్వయంగా చూసి రైతులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో రైతులు హరినాథ్ రెడ్డి గంగిరెడ్డి గోపాల్ రెడ్డి బ్రహ్మ నందరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ రెడ్డి గంగన్న చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

బెలుగుప్ప, మార్చి 10 ప్రభాతవార్త


మృతి చెందిన వ్యక్తి

బెలుగుప్ప మండల పరిధిలో కోనాపురం గ్రామానికి చెందిన వడ్డే రమేష్(34) మంగళవారం ఇంటిలో నుంచి బయటికి వస్తుండగా చాతి నొప్పి రావడంతో అక్కడికక్కడే కిందికి పడిపోయాడు. వెంటనే అతని భార్య లలితమ్మ 104కు విషయాన్ని తెలియజేయగా వారు వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని వారికి తెలియజేశారు. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని అతని భార్య తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు.

## కేజీబీవీ పాఠశాలకు దరఖాస్తు ఆహ్వానం

డి.హిరేహాళ్ మార్చి10 ప్రభాతవార్త


సమాచారం ఇస్తున్న కేజీబీవీ ప్రిన్సిపాల్ శిల్ప

వచ్చే విద్యా సంవత్సరం కు కేజీబీవీ పాఠశాలలో చేరదలచే అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నల్లే శిల్ప తెలిపారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని కేజీబీవీ ప్రిన్సిపాల్ సమాచారం అందిస్తూ 202526 విద్యా సంవత్సరంకు కేజీబీవీ పాఠశాలలో చేరదలచిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ దరఖాస్తుల ఆహ్వానం మార్చి 12 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు వర్తిస్తుందని ఈ సమాచారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు కూడ దృష్టిలో ఉంచుకొని ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఆమె మీడియాకు సమాచారం అందించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ డి.హిరేహాళ్ పాఠశాలలో ప్రవేశాల కోసం ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 సీట్లు అలాగే 7,8,9,10,12 తరగతిలో ప్రస్తుతం ఖాళీ ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు అవకాశం కల్పించడం జరిగిందని ఆమె చెప్పారు. దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించబడుతాయని ముఖ్యంగా తల్లి తండ్రి లేని పిల్లలకు, బడి బయట పిల్లలకు ప్రథమ ప్రాధాన్యత కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ నిబంధనలు దృష్టిలో ఉంచుకొని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ వివరించారు.

## ఎస్ వి జి ఎం పీజీ అడ్మిషన్లపై అవగాహన కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 10, ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్కేయూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆంజనేయులు

పీజీ అడ్మిషన్లపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ విజి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు డిగ్రీ తుది సంవత్సరం విద్యార్థులతో సమావేశమై పీజీ కోర్సుల ప్రాముఖ్యత, అందుబాటులో ఉన్న విభాగాలు, ప్రవేశ విధాన, ఉన్నత విద్య ద్వారా కలిగే అవకాశాలపై వివరించారు. ప్రొఫెసర్లు ఆంజనేయులు, నరసింహ, మాట్లాడు తూ, విద్యార్థులు తమ ఆసక్తి మరియు సామర్థ్యాలకు అనుగుణంగా పీజీ కోర్సులను ఎంచుకుని ఉన్నతవిద్యను కొనసాగించాలని సూచించారు. అలాగే శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, పరిశోధన అవకాశాలు మరియు భవిష్యత్తులో ఉన్న ఉద్యోగ అవకాశాల గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులైన మల్లికార్జున, కిషోర్ కుమార్ చౌదరి పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ఆసక్తిగాపాల్గొని తమసందేహాలను ప్రొఫెసర్లను అడిగి నివృత్తి చేసుకున్నారు. పీజీ విద్యపై అవగాహన కల్పించినందుకు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ పి హర్షలత, అక్డమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి సూర్యనాగిరెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

## రుర్బన్ పంచాయతీగా ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ

### -గ్రేడ్-1 పంచాయతీలుగా ఆమిద్యాల, నింబగల్లు, పెద్ద కౌకుంట్ల, రాకెట్ల, షేక్షానుపల్లి
### -జీవో ఎంఎస్ నంబర్ 91ను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త




ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీను రుర్బన్ గ్రామ పంచాయతీగా ప్రభుత్వం గుర్తించింది. ఉరవకొండ మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా ఆవిద్యాల, నింబగల్లు, పెద్ద కౌకుంట్ల, రాకెట్ల, షేక్షానుపల్లి పంచాయతీలను గ్రేడ్-1 పంచాయతీలుగా గుర్తించింది. మోపిడి, నెరమెట్లను గ్రేడ్-2 పంచాయతీలుగా, బూదగవి, చిన్నముష్టూరు, ఇంద్రావతి, లత్తవరం, పెద్దముష్టూరు, రాయంపల్లి, రేణిమాకులపల్లి, వెలిగొండ, వ్యాసాపురం, లత్తవరం తండా పంచాయతీలను గ్రేడ్-3 పంచాయతీలుగా గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా విభాగాలుగా పరిగణిస్తూ జీవో ఎంఎస్ నంబర్ 91ను 09-03-2026న విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల వైవిధ్యం, జనాభా ప్రాతిపదికన, సేవా వితరణ, యంత్రాంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ పంచాయతీలను పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించి ఈ ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీ కార్యదర్శి పదవి పేరును పంచాయతీ పరిపాలన అధికారిగా మార్పు చేసింది. గ్రేడ్-1పంచాయతీ కార్యదర్శిపోస్టులనురుర్బన్ పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డిప్యూటీ ఎంపీడీవో)గా అప్‌గ్రేడ్ చేసింది. గతంలో ఉన్న ఐదు గ్రేడ్‌లను ఇప్పుడు మూడు గ్రేడ్‌లుగా విలీనం చేసింది.

## దినసరి సుంకం బహిరంగ వేలం

### - గతం కంటే రూ.1.26 లక్షలు అధికంగా ఆదాయం

గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త


టెండర్లు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో దినసరి మార్కెట్ సుంకం, ఆర్టీసి బస్టాండ్, జంతు వధశాల, సుంకాల వసూళ్ల కోసం మున్సి పల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలంలో గత ఏడాది కంటే 1,26,500 రూపాయల ఆదాయం ఆధికంగా సమకూరింది. మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలంలో దినసరి మార్కెట్‌కు 22.20 లక్షలకు, జంతు వధశాల సుంకాల వసూలుకు బి.వేణుగోపాల్ వేలాన్ని దక్కించుకున్నారు. మున్సిపల్ నిబంధనల మేరకు సుంకాలను వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో ఘర్షణ : కేసు నమోదు

రామగిరి, మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సోమవారం రాత్రి బొమ్మయ్య, మురళీధర్‌లు గొర్రెల మేపు కోసం గొడవపడ్డారు. బొమ్మయ్యకు గాయాలు కావడంతో ఆయన ఫిర్యాదు మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## లేపాక్షి పశువైద్యశాలలో మందుల కొరత

### - బయట కొనుగోలు చేయక తప్పడం లేదంటున్న పాడి రైతులు - పశువైద్యులతో పాడి రైతు వాగ్వాదం

లేపాక్షి, మార్చి 10 ప్రభాతవార్త


పశువైద్యులతో వాగ్వాదం చేస్తున్న రైతు

మండల కేంద్రమైన లేపాక్షిలోని పశువైద్యశాల సమస్యల నిలయంగా మారింది. ఆసుపత్రిలో కనీస మందులు అందుబాటులో లేకపోవడంతో పశువుల కాపరులు, పాడి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు వ్యాధులు సోకినప్పుడు చికిత్స కోసం వస్తే మందులు లేవని వైద్యులు చెబుతుండటంతో చేసేదేమీ లేక ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. మంగళవారం లేపాక్షికి చెందిన ఓ రైతు తన పశువు అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆసుపత్రికి వచ్చాడు. పశువు పరిస్థితిని వివరించగా దానికి సంబంధించిన మందుల నిల్వలు అయిపోయాయని చీటీ ఇస్తాం బయట నుంచి తీసుకురావాలని వైద్యులు సమాధానమిచ్చారు. దీంతో సదరు రైతు ఆగ్రహానికి గురయ్యాడు. "ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే మందులు లేవంటే ఎలా?" అంటూ వైద్యులతో వాగ్వాదానికి దిగాడు. ఏడి మాట్లాడుతూ ఇప్పటికే మందుల కోసం "ఇండెంట్" పంపామని, రాలేదు రెండు నెలలుగా మందులు సరఫరా రాలేదని త్వరలోనే వస్తాయని వైద్యులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆయన శాంతించలేదు. ఈ విషయంపై పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్‌ను ఫోన్‌లో సంప్రదించగా జిల్లా వ్యాప్తంగా మందుల సరఫరాపై నివేదిక కోరామని, వారం రోజుల్లోపు లేపాక్షి పశువైద్యశాలకు అవసరమైన అన్ని రకాల మందులను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

## లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలకు వెళ్లే భక్తులకు అన్నదానం

### -దామరవడ్డు అయ్యప్ప భక్త బృందంచే...2 వేల మందికి భోజనవసతి

గోరంట్ల, మార్చి 10 ప్రభాతవార్త


అన్నదానం చేస్తున్న అయ్యప్ప భక్తులు

కదిరిలో జరుగుతున్న లక్ష్మీనరసింహస్వామి తేరు ఉత్సవానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పట్టణంలోని దామరవడ్డు వద్ద గల అయ్యప్పస్వామి ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద మంగళవారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భక్తబృందం నిర్వాహకులు రాజశేఖర్‌రెడ్డి, రంగనాథ్, మేదర శంకర, నరేంద్రరాయల్, పట్టణ ఉపసర్పంచు రాజారెడ్డి, మణికంఠ, సంతోష్, పట్టణ మాజీ ఉపసర్పంచు సుబ్బరాయుడు, తదితరుల నేతృత్వంలో దాదాపు 2 వేల మందికి అన్నదానం చేసి తమ భక్తి భావాలు, సమాజ సేవను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీనివాసులు, మధు, సైకిల్‌షాప్ ఆచారి, నాగరాజు, సోమశేఖర్‌రెడ్డి, రమేష్, గుంతపల్లి మూర్తి, లోకేష్, కృష్ణారెడ్డి, ఖాజాపురం నాగరాజు, గుడిసె నాగరాజు, బేల్దారి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి కెజిబివిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

లేపాక్షి, మార్చి 10 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి కస్తూరిబా బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి, ఇంటర్ బైపిసి గ్రూపులో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.నీలిమ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈ నెల 12వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 6వ తరగతి ప్రవేశాలకు ఏప్రిల్ 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న పేద, అనాథ, సెమీ అనాథ బాలికలు 6వ తరగతి ప్రవేశాలకు అర్హులన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 1.44 లక్షలకు మించకూడదన్నారు. అర్హులైన వారు "ఏపికెజిబివి.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్" వెబ్‌సైట్‌లో ఆధార్, రేషన్‌కార్డు, స్టడీ, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ఆర్డీవో శ్రీనివాస్

గుంతకల్లు, మార్చి 10 ప్రభాతవార్త


ఆర్డీవో శ్రీనివాస్

గుంతకల్లు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఆర్డీవో శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 17వతేదీకి కౌన్సిలర్ల పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించింది. దీంతో పట్టణ అభివృద్ధి పనులకు సంబంధించి ఎజెండాలో పొందుపరిచే ప్రతి అంశం ప్రత్యేక అధికారి అనుమతి పొందాల్సి ఉంటుంది. ఈనెల 18న ఆయన బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం.

## కేజీబీవీలో ప్రవేశాలకు నేటినుంచే దరఖాస్తులు ఆహ్వానం- ప్రిన్సిపాల్ లలిత

శెట్టూరు, మార్చి10 ప్రభాతవార్త


ప్రిన్సిపాల్ లలిత

మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో202627 విద్యా సంవత్సరానికి సంభందించి ప్రవేశాలకు నేటినుంచే(మార్చి12వ తేదీ)బుధవారంనుంచి ఏప్రిల్ 01వతేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లలిత పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ...ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 6వ తరగతికి 40సీట్లు ఇంటర్ మొదటి సంవత్స్నరలో 40సీట్లుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.7,8,9,10 తరగతి వరకు ఇంటర్ రెండో సంవత్సరంలో ప్రస్తుతం ఖాళీ ఉన్న సీట్లభర్తీకి ఏప్రిల్01వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్ లైన్ దరఖాస్తులను స్వీకరించేది లేదని స్పష్టం చేశారు. https://apkgbv.apcfss.వెబ్ సైట్ ద్వారా మాత్రమే అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఇలా ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణలోకి తీసుకొంటామన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్13వ తేదీవిడుదల చేస్తామని వెల్లడించారు.దీనిని ప్రతి ఒక్కరు అనుసరించాలని ప్రిన్సిపాల్ లలిత తెలిపారు.

## గుత్తి కోట ఉత్సవాలపై జాయింట్ కలెక్టర్ పరిశీలన

గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త


గుత్తి కోట ప్రాంతాలను జెసి పరిశీలిస్తున్న దృశ్యం

ప్రపంచ పర్యాటక దినోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 14, 15తేదీల్లో జరగనున్న గుత్తి కోట ఉత్సవాల నిర్వహణపై మంగళవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కోట పరిసర ప్రాంతాలను సందర్శించారు. అదేవిధంగా ఫుట్‌బాల్ గ్రౌండ్ మైదానాన్ని పరిశీలించారు. పార్కింగ్ స్థలాన్ని సందర్శించారు. రెండు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో ఎలాంటి లోటుపాట్లు జరగరాదని ఆయన అధికారులను ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, గుంతకల్లు డిఎస్‌పి శ్రీనివాస్, అర్బన్ సిఐ రామారావు, ఎస్ఐ సురేష్, సంబంధిత ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయులందరి బాధ్యత

### -ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎస్.వి.వి.రమణయ్య
### -ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం..ఊరి బడిని కాపాడుదాం కరపత్రాల ఆవిష్కరణ


కార్యక్రమంలో మాట్లాడుతూ యుటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్.వి.వి.రమణయ్య


ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయులందరి బాధ్యతని ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎస్.వి.వి.రమణయ్య అన్నారు. పట్టణంలోని యుటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం జిల్లా కార్యదర్శి శేఖర్ అధ్యక్షతన సమావేశం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై యుటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం..ఊరి బడిని కాపాడుకుందాం" కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ అధ్యయనము, అధ్యాపనము, సామాజిక స్పృహతో సమాజాభివృద్ధిని కాంక్షిస్తూ ఐద్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బడి అంటే ఉపాధ్యాయులు, విద్యార్థి, నాలుగు గోడలు, సిలబస్, పరీక్షలు, ర్యాంకులు మాత్రమే కాదని ఈ బడి చుట్టూ సమాజం ఉందని నమ్ముతోందన్నారు. భవిష్యత్తులో ఈ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలు తీర్చగలిగిన వనరులుగా మారాలి అనేది విద్య యొక్క లక్ష్యమని, ఆ లక్ష సాధన మన చేతుల్లోనే ఉంది కాబట్టి అటువంటి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయులందరి బాధ్యతని అన్నారు. భావిభారత పౌరులను సమాజంపట్ల బాధ్యతగా, కుటుంబంపట్ల గౌరవంగా, తయారు చేయడం మన బాధ్యతగా భావించి పనిచేయాల్సి అవసరం ఉందన్నారు. 2026-27 నూతన విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభం అవుతుందని బడి ఈడు కల్గిన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి మాట్లాడుతూ ఒకప్పుడు ప్రభుత్వ బడి నీతి, నిజాయితీ కులమత బేధం లేకుండా అందరం కలిసి ఉండే సమానత్వ భావం నేర్పిందన్నారు. మన భవిష్యత్తుకు భరోసానిస్తూ మనకి ఆర్థిక శక్తినిచ్చిందని మన బిడ్డల్ని తీర్చి దిద్దుకునే అవకాశం ఇచ్చిందని ఇప్పుడు అలాంటి బడి బలహీనం కాకుండా బలోపేతం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ బడిలో ఉన్న సదుపాయాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజెప్పి వారిలో నమ్మకాన్ని కలుగజేద్దామన్నారు. ఈనెల నుండి నిర్వహించే ప్రచార కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు, కార్యకర్తలే కాకుండా ఉపాధ్యాయులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు సంజీవకుమార్, శేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బండయ్య, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, ఉమాపతి, ప్రసన్నకుమార్, రఘు, లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీనివాస గుప్త, నాగరాజు, జగదీష్, జయరాములు, వేణు, శ్రీధర్, సంతోష్, శివ, పోతప్ప తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న యుటీఎఫ్ నాయకులు

## కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో సైబర్ భద్రత, బాల్య వివాహాలపై అవగాహన

బెలుగుప్ప, మార్చి 10 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ఎస్సై శివ

బెలుగుప్ప మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మంగళవారం బెలుగుప్ప సబ్ ఇన్‌స్పెక్టర్ సైబర్ భద్రత, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలపై సైబర్ నేరగాల్లు చేస్తున్న అరాచకాలను విద్యార్థులకు వివరించారు. బాలికలు సైబర్ నేరగాళ్లపై జాగ్రత్తగా ఉండాలని సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచు కోరాదని తెలిపారు. బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, వివాహాలు చేసుకుంటే వెంటనే పోలీసులకు విషయాన్ని తెలియజేయాలని బాలికలు ధైర్యంగా ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగరత్నాభాయి, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి గ్రామంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

### -పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపిన కూటమి నాయకులు

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని మారెమ్మ కాలనీలో 25 లక్షల రూపాయల వ్యయంతో నూతన 4 సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో రవిప్రసాద్, మండల ఇంజనీర్ రవీంద్ర మాజీ ఎంపీపీ కుళ్లాయప్ప, మాజీ సర్పంచ్ చిరంజీవిలు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ప్రత్యేక చొరవతో గ్రామంలో రోడ్ల సమస్య పరిష్కారం అవుతోందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి, ఫీల్ అసిస్టెంట్ రామాంజినేయులు కూటమి నాయకులు అర్జున్, నాగేంద్ర, అఖిల్, భీమన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న దృశ్యం

03ATP10_03ATP10.qxd 10-03-2026 PM 11:28 Page 1



## ప్రజా సమస్యల పరిష్కారానికి మై టిడిపి యాప్

### - టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ ఆత్మారామ దేవాలయం వద్ద మంగళవారం మై టీడీపీ యాప్‌కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడిపి పార్టీ కార్యకలాపాలను ప్రజలకు మరింత చేరువ చేయడం, ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడం కోసం మై టీడీపీ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా నమోదు చేయగలరని, అలాగే పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ విధానాలు అభివృద్ధి కార్యక్రమాలపై తాజా సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి టిడిపి కార్యకర్త ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఎక్కువ మంది ప్రజలకు తెలియజేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.వెం కటేష్, చిన్న నాగముని, మట్లగొంది సురేంద్ర, కోయగూర పెద్దన్న, సుధీర్‌నాయుడు, బెస్త శంకర్, బెస్త చిన్న ఆంజినేయులు, వెంకట రాముడు, పెరవలి సర్పంచు రాజు, శంకర్‌నాయుడు, మట్లగొంది రమేష్, నాగేంద్ర, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న టిడిపి మండల కన్వీనర్ మారుతినాయుడు

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

### - జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ శశిభూషన్‌రెడ్డి

### - ఎద్దులపల్లి పీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహణ

పామిడి, మార్చి 10 ప్రభాతవార్త

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం అని అందువల్ల బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సి న అవసరం ఎంతై నావుందని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ శశిభూషన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని ఎదులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ ఆద్వర్యంలో ఆశా డేను నిర్వహించారు.

ఈసం దర్భంగా జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ శశిభూషన్‌రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు అనర్ధదాయకం అంటూ వాటి కారణంగా అనేక నష్టాలు సంభవిస్తాయని తెలిపా రు. బాలికలకు చిన్న వయసులో వివాహం చేయటం తదనంతరం గర్భం దాల్చటం ద్వార జరిగే నష్టాల గురించి వివరి స్తూ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహణ కల్పించారు. అనంతరం హెచ్‌పీవీ వ్యాక్సిన్‌కు సంబందించిన పోస్ట ర్లను ఆవి ష్కరించారు. ఈకార్యక్రమంలో డీపీహెచ్‌ఎన్ ప్రమీ లదేవి, డీహెచ్‌ఎన్ త్రిలోక్‌నాథ్, సూపర్‌వైజర్లు శ్రీరామ్‌రెండ్డి, సుధాకర్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ శశిభూషన్‌రెడ్డి.



ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ శశిభూషన్‌రెడ్డి.

## కల్లుమడిలో అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి దేవి దేవర మహోత్సవం

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి దేవర మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆద్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుళ్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి జిల్లా యూత్ నాయకులు ఆలూరు ఎరిస్వామిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు ఆలయానికి చేరుకుని గ్రా మస్తులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషా లతో ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని ఆ చౌడేశ్వరి దేవిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజల మధ్య ఐక్య తను చాటుతాయని వారు కొనియాడారు. శింగనమల పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన భక్తాదులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం



శ్రీచౌడేశ్వరి దేవి పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## 17వ బడ్జెట్ అత్యంత నిరాశాజనకమైంది: బీజేపీ నాయకుడు దత్తాత్రేయ

బళ్లారి, మార్చి 10 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రవేశపెట్టిన 17వ రాష్ట్ర బడ్జెట్ అత్యంత నిరాశాజనకంగా, అభివృద్ధి లేని బడ్జెట్‌గా ఉందని భారతీయ జనతా పార్టీ నాయకుడు దత్తాత్రేయ విమర్శించారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు 16 బడ్జెట్లు ప్రవేశపెట్టిన అనుభవం ఉన్న సిద్ధరామయ్య ఈసారి ప్రవేశపెట్టిన 17వ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడని విధంగా ఉందన్నారు. గ్యారంటీ పథకాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లో కూరుకుపోయిందని పేర్కొన్నారు.

అంతేకాకుండా రూ.1.32 లక్షల కోట్ల కొత్త అప్పును కూడా చూపిస్తున్నారని విమర్శించారు. యడియూరప్ప ప్రభుత్వ కాలంలో రూ.1,11,144 కోట్ల అప్పు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం అది మరింత పెరిగిందని అన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి న రూ.37,000 కోట్ల బకాయిలు ఇంకా చెల్లించలేదని, అలాగే భర్తీ చేయాల్సి న 57,000 ఉద్యోగాల గురించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ ప్రభుత్వం యువత, మహిళల వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. పారిశ్రామిక రంగానికి సరైన అవకాశాలు కల్పించకపోవడంతో పెట్టుబడులు తగ్గిపోయాయని, ప్రభుత్వం ఎక్కువ భాగం నిధులను గ్యారంటీ పథకాలకే ఖర్చు చేస్తోందని అన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి ప్రమాదకరమని విమర్శించారు. రాష్ట్రంలో రహదారుల గుంతలు పూడ్చడానికి కూడా ప్రభుత్వానికి నిధులు లేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. అంతర్గత విభేదాల కారణంగా రాష్ట్ర అభివృద్ధి దాదాపు పదేళ్లు వెనుకబడిందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలో ఆత్మవిశ్వాసం కనిపించలేదని అన్నారు. ఆర్‌డీపీఆర్, ఆహార శాఖలకు సరైన నిధులు కేటాయించలేదని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్కానింగ్ యంత్రాలు లేకపోవడం, పేదలకు మందులు అందకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల కారణంగా వైద్యులు కూడా ఆందోళనలు చేపట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. బీజేపీలో మీడియా, సామాజిక మాధ్యమాలు, న్యాయ, వైద్య, సహకార, మత్స్య, అసంఘటిత కార్మిక విభాగాలు కలిపి 24 ప్రకోష్టాలు ఉన్నాయని తెలిపారు. అసంఘటిత కార్మికులకు ఆయుష్మాన్ కార్డు బీమా సహా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ విషయంపై పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో రాజేష్, సచిన్ గౌడ, బాగేపల్లి వెంకటేష్, విజయ్ కుమార్, ప్రీతి, శైలేంద్ర శెట్టి, అరవింద్ ఆలదకట్టి, సతీష్ పెరుమాల్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఖబరస్తాన్ కంపౌండ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి భూమిపూజ

బళ్లారి, మార్చి 10 ప్రభాతవార్త:

నగరంలోని 3వ వార్డు పరిధిలో ఉన్న ముస్లిం ఖబరస్తాన్‌కు కంపౌండ్ గోడ మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి మంగళవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డరబండె ప్రాంతంలో శాదీ మహల్ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసిర్ హుస్సేన్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జమీర్ అహ్మద్ సహకారంతో ఇప్పటికే నిర్ణయించిన ప్రకారం నగరంలో మొత్తం రెండు శాదీ మహల్‌లను నిర్మించనున్నట్లు చెప్పారు.

దీనివల్ల పేద కుటుంబాల పిల్లల వివాహాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నగరంలోని ముస్లిం యువకులు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని మనందరి ఆశ అని తెలిపారు. అదే విధంగా నగరంలోని ఈద్గాహ్ మరియు ఖబరస్తాన్ పరిసరాల్లో శుభ్రత, రక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు యువకులు చేపట్టిన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశంసించారు. అలాగే నగరంలోని జనవసతి కాలనీల్లో కూడా పచ్చదనం పెంపొందించేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. భూమిపూజ అనంతరం యూత్ రివల్యూషన్ టీమ్ సభ్యులను ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు హుమాయూన్ ఖాన్, కార్పొరేటర్లు ఎం.ప్రభంజన్ కుమార్, నాజు, ఆసిఫ్, కాంగ్రెస్ నాయకులు అయాజ్ అహ్మద్, దాదాభాయ్, కనేకల్ మెహబూబ్ సాబ్, హుస్సేన్ పీరా, యూనస్ భాయ్, మహమ్మద్ భాయ్, ఉస్మాన్, అన్వర్, అర్షద్, అతీక్, తౌసీఫ్, సమీర్, అఫాక్, నూర్, ఫరాజ్, తబరేజ్ తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలు ప్రిన్సిపాల్ పద్మ శ్రీ, పరీక్షా విభాగాధిపతి తిరుమలేష్ విడుదల చేసారు. ఐదవ సెమిస్టర్ బిఎలో 67శాతం, బిఎస్సీలో 65శాతం, బికాంలో 70శాతం, బిబిఎలో 76శాతం ఉత్తీర్ణత సాధించారు. మూడవ సెమిస్టర్‌లో అన్ని విభాగా లు కలిపి 47శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల విడుదల సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, అకాడమిక్ కోఆర్డినేటర్ విష్ణు ప్రకాష్, ఉప సంచాలకులు అచ్యుతానంద, చంద్రశేఖర్, విభాగాధిపతులు పాల్గొన్నారు.



పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

## కేజీబీవీ బాలిక విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం ! - ప్రిన్సిపాల్ ముత్యాలమ్మ !

రాప్తాడు, మార్చి 10 ప్రభాతవార్త

రాప్తాడు కేజీబీవీ బాలిక విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్స రానికి ఆరో తరగతిలో, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.ముత్యాలమ్మ తెలిపారు. ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 1 వరకు అర్హులైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరవ తరగతిలో 40 సీట్లు ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 40 సీట్లు కొరకు 7 నుండి 10 తరగతి ఇంటర్ రెండవ సంవత్సరం బైపిసి గ్రూపులో ఎనిమిది ప్రస్తుతం ఖాళీ ఉన్న సీట్లులు కొరకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

## కేజీబీవీ లో 2026-27ప్రవేశానికి నోటిఫికేషన్

బుక్కరాయసముద్రం మార్చి 10 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవి) 2026-27 సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ అయినట్లు ప్రిన్సిపాల్ (ఎస్‌ఓ) నాగవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 1వతేదివరకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ నోటిఫికేషన్ లో భాగంగా ప్రతి యొక్క కేజీబీవి నందు 6వ తరగతికి 40 సీట్లు, ఇంటర్ మెదటి సంవత్సరంలో 40 సీట్లు చొప్పున అడ్మిషన్లు కల్పించడం కొరకు దరఖాస్తులను కోరడమైనది. 7,8,10 తరగతి వరకు ఇంటర్ రెండవ సంవత్సరంలో ప్రస్తుతం ఖాళీ ఉన్న సీట్లకు భర్తీకి ఏప్రిల్ 1వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరించబడుతాయి.

## అనారోగ్యంతో మాజీ సిఆర్‌పిఎఫ్ జవాన్ రఘురామ్ మృతి



జవాన్ రఘురామ్ (ఫైల్‌ఫోటో)



రఘురామ్ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న గోరంట్ల మారుతినాయుడు

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చిన్న కాలువ వీధిలో నివశిస్తున్న మాజీ సిఆర్‌పిఎఫ్ జవాన్ రఘురామ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, పెరవలి సర్పంచు రాజు, టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేష్, నాగముని, వెంకటరాముడు, కోయగూర పెద్దన్న, ముంతా వెంకటేష్, శంకర్‌నారాయణ, పెద్దమట్లగొంది సురేంద్ర, టిడిపి పార్టీ నాయకులు రఘురామ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## సబ్సిడిపై ప్రభుత్వం గడ్డి విత్తనాల సరఫరా

### - ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.పద్మనాభం

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల కోసం పచ్చి మేతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పశుగ్రాస విత్తనాలను రైతులకు సబ్సిడిపై సరఫరా చేయనున్నట్లు శింగనమల ప్రాంతీయ పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.పద్మనాభం తెలిపారు. ఈ విత్తనాలు పూర్తి ధర కిలో 92 కాగా, ప్రభుత్వం 75 శాతం సబ్సిడితో కిలో 23 రూపాయలకు మాత్రమే అందజేస్తుందని, ప్రతి రైతుకు 10 నుంచి 20 కిలోల వరకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. విత్తనాలు పొందడానికి పాడి రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు, ఆధార్‌కార్డు ప్రతులను సమర్పించాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పశువులకు తగిన పచ్చిమేత అందించేందుకు ప్రభుత్వంకల్పించిన ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలనా ఆయన కోరారు.




ఎడి పద్మనాభం

## శ్రీ చౌడమ్మ దేవర మహోత్సవంలో స్నేహారెడ్డి

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ చౌడమ్మ దేవర మహోత్సవ కార్యక్రమంలో ఇప్పే పెద్దనరసప్ప, వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్ యాదవ్ సతీమణి గౌరు స్నేహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పెద్ద నరసప్ప కుటుంబ సభ్యులు ఆహ్వానించారు.



స్నేహారెడ్డికి స్వాగతం పలుకుతున్న నరసప్ప, వారి కుటుంబ సభ్యులు

## వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం

### - వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ ఆలూరు పరందామరెడ్డి

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి 16వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేద్దామని వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ ఆలూరు పరందామరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తు ఈ నెల 12వ తేది మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో నిర్వహించనున్న 16వ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త డా.సాకే శైలజానాథ్ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



ఆలూరు పరందామ రెడ్డి

## వలసలను నివారించటమే పథకం లక్ష్యం

### - ప్రజావేధికలో అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి

పామిడి, మార్చి 10 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించటమే లక్ష్యంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ప్రార ంభమైందని అడిసనల్ పీడీ సుధా కర్‌రెడ్డి పేర్కొన్నారు. 2024-25 సంవత్సర కాలంలో మండ లంలో జరి గిన ఉపాధిహామి పథకం పనులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సామాజిక తనిఖీ బృందాలు ఇచ్చిన నివేధిక ఆధారంగా మండల ప్రజాపరి షత్ కార్యాలయ ఆవర ణలో మంగళవారం ఎంపీడీఓ తేజోష్ణ ఆద్యక్షతన 19వ సామాజిక తనిఖీ ప్రజావేధికను నిర్వహించారు. వలసలను నివారించటం కోసం ఎక్కడికక్కడ పనులను కల్పిం చటమే పథకం ముఖ్యఉద్దేశ్యం అన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలను చేపట్టిన సామాజిక తనిఖీ బృందాలు తమ నివేధికలను వివరిస్తుండగా అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి అందకనుగుణంగా టిఏ, ఎఫ్ఏలను విచారించారు. రూ. 13.5 కోట్ల నిధులతో పంచాయ తీరాజ్, హార్టి కల్చరల్, ఆర్‌డబ్ల్యూఎస్, వెటర్నరీ శాఖల్లో 100 పనులను చేపట్టడం జరిగిందని అందులో రికవరీ రూ. 2,23, 528లు నవరణ రూ.2,74,749లు ఫెనాల్టీ రూ.51, 500లు అని వెల్లడించారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, ఫైనాన్స్ అధికారి రమేష్, ఏపీఓ ఆధినారాయణమ్మ, ఎస్ఆర్‌పీ వెంకటేష్‌నాయక్, డీఆర్‌పీలు మలేష్, మనోజ్, సుధాకర్, టిఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి

## విద్యార్థి నేతలపై కేసు కొట్టివేత

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

అనంతనగరంలో కార్పొరేట్ విద్యా సంస్థలైన చైతన్య, నారాయణలో పుస్తకాలు, యూనిఫామ్, ఇతర వస్తువులు అమ్ముతున్నారని విద్యార్థి నేతలు ఆందోళన చేస్తే అక్రమ కేసులు బలయించాలని ఆ కేసు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సివిల్ జూనియర్ జడ్జి కోటేశ్వరరావు కేసు కొట్టేసినట్లు విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు అమర్ యాదవ్, రాఘవేంద్ర, హనుమంత్ రెడ్డి, సూర్య చంద్ర, భానుప్రకాష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ఆవంణలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ.. 2018లో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు అమ్మకూడదని అలాగే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆందోళన చేస్తే వన్ టౌన్ పోలీస్ వారు అనవసరంగా కేసులు బనాయించి తమ కాలాన్ని వృధా చేశారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్, వైయస్సార్ విద్యార్థి భాగం రాఘవేంద్రరెడ్డి, హనుమంత రెడ్డి, ఎస్ఎఫ్ఐ సూర్యచంద్ర, భాను ప్రకాష్ రెడ్డిలో పాల్గొన్నారు.



కేసులు కొట్టి వేడయంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న విద్యార్థి నేతలు

## 15లోపు ఆడపిల్లలందరూ హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలి !- డాక్టర్ శివకృష్ణ

రాప్తాడు, మార్చి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో ఆశా సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశంలో బుధవారం ప్రారంభించబడే హెచ్‌పివి వ్యాక్సిన్ గురించి వివరించారు. మండల పరిధిలో ఉన్న 14నుండి 15 సంవత్సరములోపు ఆడపిల్లల అందరికి సర్వైకల్ కేన్సర్ రాకుండా వ్యాక్సిన్ వేయబడు తుందని తెలిపారు. 15 సంవత్సరాల వయసు ఉన్న ఆడపిల్లలందరూ బుధవారం 10 గంటలకు తమ తల్లిదండ్రుల ను పిలుచుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రానికి రావాలని వాక్సిన్ వేసిన తరువాత సర్టిఫికెట్ కూడా వెంటనే ఇవ్వబడుతుందని ఈ వ్యాక్సిన్ చాలా సురక్షితమైనదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ఈ వ్యాక్సిన్ సప్లై చేస్తున్నారని ఈ అవకాశాన్ని 15 సంవత్సరాలలోపు ఉన్న ఆడపిల్లలందరూ వినియోగిం చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరిమడుగు ఆశ వర్కర్ వెంకటలక్ష్మి సోమవారం మృతి చెందిన కారణంగా సంతాపం తెలియచేసి సిబ్బంది అందరూ కలిసి రూ.35వేలు ఆమె భర్తకు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శివప్రసాద్, సూపర్వైజర్ నరసింహ, ఎల్‌టి శ్రీధర్ బాబు, ఫార్మసీ ఆఫీసర్ మూర్తి, ఆశా నోడల్ నారాయణ స్వామి పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## ఉగాది కానుకగా ఉద్యోగులకు పెండింగ్ డీఏలు చెల్లించాలి

### - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉద్యోగులకు ఉగాది కానుకగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజ యభాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ భాస్కర్ మాట్లా డుతూ..ఇప్పటివరకు 01.07.2024, 01.01.2025, 01.07.2025, 01.01.2026 నాలుగు విడతల డిఏలు పెండింగ్‌లో ఉన్నందువల్ల ఆర్థికంగా చాలా నష్టపోయారని అన్నారు. డిఎలను సకాలంలో మంజూరు చేయకపోవడం వల్ల ఉద్యోగులు వడ్డీ నష్టపోవాల్సి వస్తోంది. గత ంలో ప్రభుత్వం 2018, 2019కి సంబంధించిన డిఎ బకాయిలు చెల్లింపులులో కూడా అం దరి ఉద్యోగులకు సమాన న్యాయం జరగలేద న్నారు. ఉగాది తెలుగు ప్రజలకు పెద్ద పండుగ కాబట్టి ఈ ఉగాదికి ఉద్యోగులందరికీ పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



నల్లపల్లి విజయ్ భాస్కర్

## జాతీయ సమైక్య శిబిరానికి యస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో బి.ఎస్సి తృతీయ సంవత్సరం చదువుతున్న ఇ.చందన ఎన్. ఎస్.ఎస్ జాతీయ సమైక్య శిబిరానికి ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ నెల 23వ నుంచి 29వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం మైసూరులోని మైసూరు యూనివర్సిటీలో నిర్వహిస్తున్న శిబిరానికి విద్యార్థి ఎంపిక కావడం పట్ల కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. ఎ.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏవో. ఎ.శ్రీనాథ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పిఒలు.జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

## ఇల్లూరులో శైలజనాథ్ పర్యటన..వైస్సార్సీపీ కార్యకర్తల్లో ఉత్సాహం

గార్లదిన్నె, మార్చి 10,ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త సాకే శైలజనాథ్, బండ్లపల్లి ప్రతాపరెడ్డి పర్యటించి పలువురిని ఆత్మీయంగా పరామర్శించారు. ముందుగా తూర్పుంటి తిరుపాలను పరామర్శించిన అనంతరం గ్రామస్తులు శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన నాయకులు వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని భరో సా ఇచ్చారు. అలాగే పార్టీని గ్రామ స్థాయిలో మరిం త బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.




ఇల్లూరులో తూర్పుంటి తిరుపాలను పరామర్శిస్తున్న సాకే శైలజనాథ్..

## వైసిపి నాయకుల్ని పరామర్శించిన వైసీపీ సీనియర్ నాయకుడు రాజశేఖర్ రెడ్డి..!

రాప్తాడు, మార్చి 10 ప్రభాతవార్త

రాప్తాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు చింతకాయల జయన్న వెహికల్ ప్రమాదంలో గాయపడ్డాడని విషయం తెలుసుకున్న వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి మండల నాయకులు ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ సాకే వెంకటేష్, యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, చెన్నారెడ్డిలతో కలిసి గాయపడిన చింతకాయల జయన్నను పరామర్శించి ప్రమాదం జరిగిన కారణాలు తెలుసుకొని ఆరోగ్యం బాగా చూసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైసిపి నాయకుల్ని పరామర్శించిన వైసీపీ సీనియర్ నాయకుడు రాజశేఖర్ రెడ్డి..!

